దరఖాస్తుల ఆహ్వానం

ఖానాపూర్, మార్చి 25: వ్యవసాయ పనిముట్ల పథకానికి బుధవారం నుంచి అర్హులైన మండల మహిళా రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఏవో జగదీశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బ్యాటరీ స్ప్రేయర్లు 4, పవర్ స్ప్రేయర్లు 5, రోటావేటర్స్ 2, టాక్టర్ కల్టివేటర్స్ 3, పవర్ టిల్లర్ 1 ఉన్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 50శాతం, ఇతరులకు 40శాతం రాయితీని ప్రభుత్వం కల్పిసుందని తెలిపారు. అర్హులు దరఖాస్తుతోపాటు ఆధార్ కార్డు, పట్టాపాస్ పాస్‌బుక్, టాక్టర్ ఆర్‌సీ జిరాక్స్, రెండు ఫోటోలు జతచేసి మండల వ్యవసాయశాఖ అధికారి కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

పెంబి, మార్చి25: వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా సబ్సిడీపై వ్యవసాయ పనిముట్ల కోసం మహిళా రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి నవీన్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వ్యవసాయ పనిముట్లపై 50 శాతం సబ్సిడీ వర్తించనున్నట్లు తెలిపారు.

నిర్మల్ అర్బన్: మాట్లాడుతున్న నిర్మల్ ఎస్పీ జానకీ షర్మిల

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

- నిర్మల్ ఎస్పీ జానకీ షర్మిల

నిర్మల్ అర్బన్, మార్చి 25: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే క్షేమంగా ఇంటికి చేరుకోవచ్చని నిర్మల్ ఎస్పీ జానకీ షర్మిల పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లకు ట్రాఫిక్ నియంత్రణ పరికరాలను పంపిణీ చేసి, మాట్లాడారు. పట్టణంలో అత్యాధునిక సీసీ కెమరాలతో నిఘాను పటిష్టం చేస్తున్నామని, ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో భైంసా ఏఎస్పీ అవినాష్, ఏఎస్పీ రాజేశ్ మీనా, ఏవో యూనిస్‌అలీ, సీఐలు గోవర్ధన్, నైలు, గోపినాథ్, ప్రవీణ్‌కుమార్, కృష్ణ, మల్లేశ్, సమ్మయ్య, ఆర్ఐలు రాం నిరంజన్, శేఖర్, రామకృష్ణ, రమేశ్ పాల్గొన్నారు.

నేడు భైంసాలో ఫిర్యాదుల విభాగం

భైంసా/నిర్మల్ అర్బన్, మార్చి25: పట్టణంలో బుధవారం భైంసా క్యాంపు ఆఫీస్‌లో ప్రజా ఫిర్యాదుల విభాగం నిర్వహించనున్నట్లు ఎస్పీ జానకీ షర్మిల మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా భరోసా సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు తెలిపారు.

కుంటాల: మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై నిరసన తెలుపుతున్న ఆశ కార్యకర్తలు

దస్తురాబాద్: మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేస్తున్న ఆశ కార్యకర్తలు

కుభీర్: మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందిస్తున్న ఆశ కార్యకర్తలు

ఎన్నికల హామీలు అమలు చేయాలి

- ఆశ కార్యకర్తల డిమాండ్
- సర్కారు తీరుపై ఆగ్రహం
- పలుచోట్ల ధర్నాలు, రాస్తారోకోలు

భైంసా: నోటికి చేతులు అడ్డం పెట్టుకొని నిరసన తెలుపుతున్న ఆశ కార్యకర్తలు

దస్తురాబాద్, మార్చి25: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆశ కార్యకర్తలు డిమాండ్ చేశారు. చలో హైదరాబాద్‌కు తరలివెళ్తుండగా, పోలీసులు ఎక్కడికక్కడే అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలో ఆశ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. దస్తురాబాద్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట ప్రధాన రహదారిపై ఆశ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేసి, మానవహారం చేశారు. జీతాలు పెంచుమని అడిగితే అక్రమంగా అరెస్టులు చేయడం, లాఠీ చార్జి చేయడం సరికాదని మండిపడ్డారు.

కుంటాల, మార్చి 25: ఆశ కార్యకర్తల అక్రమ అరెస్టులను నిరసిస్తూ మంగళవారం మండలాధ్యక్షురాలు ఇంద్రమాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై భైఠాయించి కార్యకర్తలు రాస్తారోకో చేశారు. ఫిక్స్ వేతనం రూ.26వేలు, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని తహసీల్దార్ కమల్‌సింగ్‌కు వినతిపత్రం అందజేశారు.

కుభీర్, మార్చి 25: ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని మంగళవారం ఆశ కార్యకర్తలు మండల కేంద్రంలో ర్యాలీ తీసి, అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కుభీర్‌లోని పీహెచ్‌సీ నుంచిఎస్సీ కాలనీలోని అంబేద్కర్ విగ్రహం వరకు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ ర్యాలీని కొనసాగించారు. కార్యక్రమంలో సులోచన, లక్ష్మీ, షానే గంగామణి, గోనే గిరిజ, పద్మ, తదితరులు ఉన్నారు.

లక్ష్మణచాంద, మార్చి 25: న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ తహసీల్ కార్యాలయ సమీపంలో ఆశ కార్యకర్తలు ధర్నా చేయగా, బీజేపీ మండల కన్వీనర్ చిన్నయ్య మద్దతుగా తెలిపారు. ఇక్కడ నాయకులు చంద్రమోహన్‌రెడ్డి, అడ్వాల రమేశ్, రంజిత్, ముత్యం రెడ్డి, రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, రాజేశ్వర్ ఉన్నారు.

కళ్లు, నోరు మూసుకొని నిరసన

భైంసా, మార్చి, 25: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం పట్టణంలోని బస్టాండ్‌లో అంబేద్కర్ విగ్రహం ముందు చెవులు, కళ్లు, నోరు మూసుకొని ఆశ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళా ఉద్యోగులు వైద్యశాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట నిరసన చేపడుతుంటే అరెస్ట్ చేయడం, ఒకరోజు ముందు ఆశ కార్యకర్తలను హౌస్ అరెస్ట్ చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇక్కడ కార్యకర్తల విజయ, మౌనిక, ఉజ్వల ఉన్నారు.

27న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ పర్యటన

ఎదులాపురం, మార్చి 25: రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిషన్ సభ్యులు ఈనెల 27న జిల్లాలో పర్యటించనున్నారని కలెక్టర్ రాజర్షి షా మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10:30గంటలకు గుడిహత్నూర్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్, కుమ్రంభీం విగ్రహాలకు పూల మాలవేసి నివాళులర్పిస్తారని తెలిపారు. ఉదయం 11గంటలకు కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించనున్నారని తెలిపారు. సాయంత్రం 5గంటలకు గుడిహత్నూర్ మండలం చిన్న మల్కాపూర్‌లో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటారని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ అధికారి భగత్ సునీతకుమారి తెలిపారు.

చెట్లు నరికితే పీడీ యాక్ట్ నమోదు చేస్తాం

సిరికొండ (ఇచ్చోడ), మార్చి 25: అడవుల్లో ఎవరైనా అక్రమంగా టేకు చెట్లు నరికితే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని ఉట్నూర్ డివిజన్ ఎఫ్‌డీవో రేవంత్ చంద్ర హెచ్చరించారు. మంగళవారం సిరికొండ మండలం సిరిచెల్మ టైగర్ జోన్‌లో గోపాలపూర్ అడవి ప్రాంతంలో మారుతీగూడకు చెందిన దుర్వ శ్రీకాంత్, మాధవి లక్ష్మణ్, మాధవి రామేశ్వర్, సురేశ్, పెందుర్ రాములు ఐదు ఎడ్ల బండ్ల ద్వారా అక్రమంగా తరలిస్తున్న కలపను పట్టుకున్నారు. లక్షా28వేల రూపాయల విలువైన కలపను స్వాధీనం చేసుకుని ఇచ్చోడ అటవీశాఖ డిపోకు తరలించామన్నారు. ఇక్కడ సిరిచెల్మ కవ్వాల్ టైగర్ జోన్ ఎఫ్ఆర్‌వోలు నాగస్వామి, సంతోష్, సిరికొండ, వాయిపేట్ డిప్యూటీ ఆర్‌వోలు నరేశ్, చంద్రరెడ్డి, టాస్క్‌ఫోర్స్ అధికారులు కవిత, అవినాష్, హీరాలాల్, శ్యాం, బీట్ ఆఫీసర్లు, తదితరులు ఉన్నారు.

ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు

నర్సాపూర్ (జీ): మాట్లాడుతున్న లోక వెంకటరాంరెడ్డి

నర్సాపూర్ (జీ), మార్చి 25: మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆయా గ్రామాలకు చెందిన రైతులకు మంగళవారం ఆయిల్‌పామ్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఆయిపామ్ శాస్త్రవేత్త బీఎన్ రావు, రాష్ట్ర ఉద్యానశాఖ మాజీ కమిషనర్ లోక వెంకటరాంరెడ్డి మాట్లాడుతూ, ఆయిల్ పామ్ సాగు రైతులకు ఎంతో లాభదాయకమన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యానశాఖ అధికారి బీవీ రమణ, ఉద్యాన పంటల అధికారి మౌనిక జావీద్‌పాషా, ఫ్రీయానిక్ కంపెనీ డీజీఎం మల్లేశ్వర్‌రావు, అయ్యన్నగారి భూమన్న, పాకాల రాంచందర్, ఏరియా మేనేజర్, మాజీ జడ్పీటీసీ రామయ్య, మండల నాయకులు గడ్డం ఇంద్రకరణ్ రెడ్డి, క్లస్టర్ ఆఫీసర్లు శ్రీనివాస్, ప్రశాంత్, సంతోష్, ఏఈవో భాగ్యలక్ష్మి, గణేశ్, తదితరులు ఉన్నారు.

సారంగాపూర్, మార్చి 25: జామ్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు సాగర్‌రెడ్డి పదవి విరమణ మహోత్సవానికి రాష్ట్ర ఉద్యానవన శాఖ మాజీ కమిషనర్ ఎల్ వెంకట్రాంరెడ్డి మంగళవారం హాజరయ్యారు. ఇక్కడ హెచ్ఎం జనార్దన్, ఉపాధ్యాయులు ఉన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలి

- 'నమస్తే' కథనానికి స్పందన

నార్నూర్, మార్చి25: సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలని పంచాయతీరాజ్‌శాఖ ఏఈఈ మహేందర్ సూచించారు. 'నాసి రకంగా సీసీ రోడ్ల నిర్మాణాలు' శీర్షికన సోమవారం నమస్తే తెలంగాణ దిన పత్రికలో ప్రచురిత మైన కథనానికి పంచాయతీరాజ్‌శాఖ అధికారులు స్పందించారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో నిర్మించిన సీసీ రోడ్లపై మట్టి పోయించి క్యూరింగ్ చేయించారు. నాణ్యత లోపించకుండా నిత్యం క్యూరింగ్ చేయాలన్నారు.

'నవోదయ' ఫలితాల్లో సత్తా

ఇచ్చోడ, మార్చి 25: మండల కేంద్రంలోని సన్‌షైన్ పాఠశాల విద్యార్థులు మంగళవారం విడుదలైన నవోదయ ఫలితాల్లో ప్రతిభ కనబర్చారు. పాముల సిద్దార్థ్ అంబేద్కర్, పాముల గౌతమ్ కృష్ణ, చౌహాన్ పృథ్వీరాజ్ నవోదయ విద్యాలయంలో సీటు సాధించారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ విజయ్, పాఠశాల యాజమాన్యం గణేశ్, రాకేశ్, సంజీవ్, ఉపాధ్యాయులు అభినందించారు.

బోథ్, మార్చి 25: మండలకేంద్రానికి చెందిన ఏలేటి గంగారెడ్డి–సృజన దంపతుల కుమారుడు సహాన్ రెడ్డి జవహర్ నవోదయకు ఎంపికయ్యారు. మంగళవారం సాయంత్రం ప్రకటించిన ఫలితాల్లో చోటు దక్కించుకున్నారు. ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో వచ్చే విద్యా సంవత్సరంలో ఆరో తరగతిలో చేరనున్నారు.

నిబంధనలు పాటించకుంటే చర్యలు

నిర్మల్ చైన్‌గేట్, మార్చి 25: నినిబంధనలు పాటించని స్కానింగ్ సెంటర్‌లపై చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్‌వో రాజేందర్ హెచ్చరించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పలు స్కానింగ్ కేంద్రాలను బృందంతో కలిసి తనిఖీ చేశారు. ఇక్కడ కార్యక్రమ నిర్వహణ అధికారి డా సౌమ్య, గైనకాలజిస్ట్ డా విన్నీ, సఖీ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ శ్వేత, డిప్యూటీ జిల్లా విస్తర్ణాధికారి బారె రవీందర్ ఉన్నారు.

ఉచిత గుండె వైద్య శిబిరం

ఎదులాపురం, మార్చి 25: విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సంఘ భవనంలో మంగళవారం గుండె ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. విశ్రాంత ఉద్యోగులతోపాటు కుటుంబ సభ్యులు హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. డాక్టర్ నిశికాంత్, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఇంద్రవెల్లి, మార్చి25: ఏఎంసీ మాజీ చైర్మన్ సోమాసే వెంకట్‌రావు ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని మాజీ ఎంపీ సోయం బాపురావు మంగళవారం పరమర్శించారు. సోమాసే వెంకట్ రావు చిత్రపటానికి పూలామాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మీర్జా యాకుబ్‌బేగ్, సోయం రాందాస్, తదితరులు ఉన్నారు.

ఈదురుగాలుల బీభత్సం

ఉట్నూర్ రూరల్, మార్చి 25: మారుమూల గ్రామమైన ధర్మాజి పేటలో ఈదురుగాలులకు ఇండ్లరేకులు లేచిపోయాయి. గ్రామంలో ఆదివాసీ గిరిజనులు రేకులతో ఇండ్లు నిర్మించుకొని నివాసముంటున్నారు. సోమవారం రాత్రి ఒక్కసారిగా భారీగా ఈదురుగాలులు రావడంతో ఇండ్లపైన ఉన్న రేకులు లేచిపోయాయి. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

క్షయ వ్యాధి నివారణకు చర్యలు

ఇంద్రవెల్లి, మార్చి25: క్షయ వ్యాధి నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఏఎంసీ చైర్మన్ ముకాడే ఉత్తమ్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధి బాధితులకు పోషకలు కలిగిన ప్రత్యేక కిట్స్‌ను పంపిణి చేశారు. ఇక్కడ వైద్యుడు శ్రీకాంత్, నాయకులు ఎండీ జహీర్, సుంకట్‌రావ్, నాగోరావ్, జితేందర్, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

చోరీ కేసులో ఒకరి జైలు

ఎదులాపురం, మార్చి 25: చోరీ కేసులో ఒకరికి జైలుశిక్ష, మరొక రికి జరిమానా విధిస్తూ ప్రత్యేక జేఎఫ్‌సీఎం న్యాయమూర్తి దుర్గా రాణి కలిదిండి మంగళవారం తీర్పును వెలువరించారని లైసెన్ అధికారి జీ పండరి తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. గతేడాది నవంబర్ 25న టీచర్స్ కాలనీకి చెందిన కే ప్రవీణ్ ఇంట్లో పట్టపగలే చోరీ జరుగగా, మావల ఎస్ఐ విష్ణువర్ధన్ కేసు నమోదు చేశారు. సీడీవో ప్రవేశ పెట్టిన సాక్షులను పీపీ నవీన్ కుమార్ విచారించి నేరాన్ని రుజువు చేశారు. ఈ మేరకు న్యాయమూర్తి తీర్పును వెలువరించారు. మాలికర్ గజానన్‌కు మూడు నెలల 29 రోజుల జైలుశిక్ష, రూ.200 జరిమానా, షేక్ షబ్బీర్‌కు రూ.2 వేల జరిమానా విధిస్తూ తీర్పును వెల్లడించారు.

రైతు కుటుంబానికి పరామర్శ

తలమడుగు, మార్చి 25: సుంకిడికి చెందిన కుమ్మరి లింగన్న అనే రైతు అప్పుల బాధతో ఇటీవలే ఆత్మహత్య చేసుకున్నాడు. మంగళవారం బాధిత కుటుంబాన్ని రైతు ఆత్మహత్య జిల్లా స్థాయిత్రిసభ్య కమిటీ సభ్యులు పరామర్శించారు. ఆత్మహత్యకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. నివేదికను పరిశీలన అనంతరం జిల్లా ఉన్నతాధికారులకు అందిస్తామన్నారు. ఇక్కడ ఆర్డీవో వినోద్ కుమార్, డీఎస్పీ జీవన్ రెడ్డి, వ్యవసాయశాఖ ఏడీఏ రాంకిషన్, తహసీల్దార్ రాజ్‌మోహన్, ఎస్ఐ అంజమ్మ, ఏవో ప్రమోద్‌రెడ్డి ఉన్నారు.

నర్సరీలపై శ్రద్ధ చూపాలి

భైంసాటౌన్, మార్చి 25: గ్రామాల్లో నర్సరీలపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని డీపీవో శ్రీనివాస్ పేర్కొన్నారు. మిర్జాపూర్ శివారులోని నర్సరీని మంగళవారం ఎంపీడీవో సుధాకర్‌రెడ్డితో కలిసి సందర్శించారు. నర్సరీలో ఏఏ మొక్కలు పెంచుతున్నారో పరిశీలించారు. నర్సరీలపై షెడ్‌నెట్లను మొక్కలకు గాలి తగిలేలా ఏర్పాటు చేయాలన్నారు.

అక్కాచెల్లెళ్లు అదృశ్యం

ఎదులాపురం, మార్చి 25: మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంనగర్‌కు చెందిన ఇద్దరు అక్కాచెల్లెళ్లు అదృశ్యమైనట్లు ఎస్ఐ విష్ణువర్ధన్ తెలిపారు. ఈ నెల 24న తల్లిదండ్రులు హైదరాబాద్‌కు వెళ్తారు. అదేరోజు జైనథ్ మండలం ఒకేషనల్ కోర్సుకు సంబంధించిన పరీక్ష ఉందని ఉదయం 11గంటలకు వెళ్లి తిరిగిరాలేదు. స్థానికులు, బంధువుల ఇండ్లలో వెతికినా ఆచూకీ లభించలేదు. వారి తండ్రి ఫిర్యాదు మేరకు అక్క(20) చెల్లెళ్ల(19)పై మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఆర్డీవోకు సన్మానం

భైంసా, మార్చి 25: హ్యూమన్ రైట్స్ హెల్ప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్డీవో కోమల్‌రెడ్డిని సత్కరించారు. ఇక్కడ హ్యూమన్ రైట్స్ హెల్ప్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సుభాష్, వినోద్, సూర్యనారాయణ, హుజుల్ అలీ, అబ్దుల్ సాదిక్, మినాజ్ ఉన్నారు.

'వాసవి'లో గ్రాడ్యుయేషన్ డే

కుంటాల, మార్చి 25: కల్లూర్ వాసవి హైస్కూల్‌లో మంగళవారం గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించారు. ఇక్కడ కరస్పాండెంట్ జానకీరామ్, ప్రిన్సిపల్ సంతోష్, సిబ్బంది ఉన్నారు.

వసతులు కల్పించండి

కుభీర్, మార్చి 25: పని ప్రదేశంలో వసతులు కల్పించి వేసవి ఎండల నుంచి ఉపశమనం కల్పించాలని ఈజీఎస్ కూలీలు డీపీవో శ్రీనివాస్‌కు మొర పెట్టుకున్నారు. మంగళవారం సాంగ్వి గ్రామాన్ని ఆయన అధికారులతో కలిసి సందర్శించారు. నర్సరీతోపాటు ఈజీఎస్ పనులను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో నవనీత్, ఎంపీవో మోహన్ సింగ్, ఏపీవో రాథోడ్ హరిలాల్, ఏపీఎం రమేశ్, టీఏలు, ఎఫ్ఏలు ఉన్నారు.

పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు

నిర్మల్ చైన్‌గేట్, మార్చి 25: నిర్మల్ ప్రభుత్వ వైద్య కళాశాలలో కాంట్రాక్టు పద్ధతిన టీచింగ్ స్టాఫ్ వైద్యులు, ప్రొఫెసర్స్, అసోసియేట్ ప్రొఫెసర్స్ పోస్టుల భర్తీ కోసం మంగళవారం వాక్‌ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించారు. మొత్తం 27 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూకు వచ్చినట్లు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు.

డా వేణుగోపాలకృష్ణకు ఎన్ఏబీఎల్ సర్టిఫికెట్

సర్టిఫికెట్ తీసుకుంటున్న వేణుగోపాలకృష్ణ

నిర్మల్ చైన్‌గేట్, మార్చి 25: నిర్మల్‌కు చెందిన ప్రముఖ వైద్యుడు డా వేణుగోపాలకృష్ణకు ఇంటర్నేషనల్ ఆడిట్ అండ్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ సీఎల్ఎస్ఐ యూఎస్ఏ క్లినికల్ అండ్ ల్యాబ్ స్టాండర్డ్స్ ఇన్స్టిట్యూట్ వారి ఎన్ఏబీఎల్ సర్టిఫికెట్ లభించింది. ఈ మేరకు నిజామాబాద్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా శివప్రసాద్ చేతులమీదుగా సర్టిఫికెట్ అందుకున్నారు. డా వేణుగోపాలకృష్ణ ప్రస్తుతం నిజామాబాద్ వైద్య కళాశాలలో బయోకెమిస్ట్రీ విభాగంలో ఎండీ చదువుతూ, ఎన్ఏబీఎల్ సర్టిఫికెట్ పొందారు.

యువకుడి బలవన్మరణం

దస్తురాబాద్, మార్చి25: గొడిసేర్యాలకు చెందిన నేరేళ్ల అశోక్(24) గ్రామ శివారులో పురుగుల మందుతాగి స్నేహితులకు సమాచారం ఇచ్చారు. స్నేహితులు, కుటుంబ సభ్యులు జన్నారంలోని ఓ దవాఖానకు తీసుకవెళ్లగా, అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. అశోక్ చినాన్న కొడుకు పవన్ ఎనిమిది నెలల క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. వీరిద్దరూ మంచి మిత్రులు. పవన్ మరణాన్ని తట్టులేక అప్పటి నుంచి అశోక్ మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకున్నాడు. అశోక్ తల్లి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ అశోక్ తెలిపారు.

డైనేజీ పనుల పరిశీలన

ముథోల్, మార్చి25: మండల కేంద్రంలోని సాయి మాధవ్‌నగర్ కాలనీలో నిర్మిస్తున్న డైనేజీ పనులను మంగళవారం జిల్లా పంచాయతీ అధికారి ఈఈ శంకరయ్య పరిశీలించారు. డైనేజీతోపాటు సీసీ నిర్మాణానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. ఇక్కడ పంచాయతీరాజ్ డీఈ కమలాకర్, కాంట్రాక్టర్ సతీశ్‌రెడ్డి ఉన్నారు.

అధికారులకు వైద్య పరీక్షలు

కడెం, మార్చి 25: ఉడుంపూర్ రేంజ్ పరిధిలోని అటవీ అధికారులకు రేంజ్ కార్యాలయ ఆవరణలో ఖానాపూర్ మెడికేర్ దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇక్కడ ఎఫ్ఆర్వో అనిత, డాక్టర్లు సాయిసాకేత్‌రెడ్డి, ప్రశాంత్‌కుమార్, సాయికిరణ్, నాగరాజు, చిత్రలతదాసు, డీఆర్వోలు ప్రకాశ్, చంద్రమౌళి, ఎఫ్ఎస్‌వోలు పాండురంగ్, సురేశ్, సరిత, సురేందర్, సిబ్బంది ఉన్నారు.

మరుగుదొడ్లు నిర్మించాలి

పెంబి, మార్చి 25: మండల కేంద్రంలోని వారసంతలో మరుగుదొడ్లు నిర్మించాలని మంగళవారం గ్రామస్తులు ఆందోళన చేశారు. మరుగుదొడ్లు లేక వారసంతకు వచ్చే చిరువ్యాపారులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, మరుగుదొడ్లు నిర్మించే వరకు వేలం నిర్వహించవద్దని ఆందోళన చేశారు. వారంలోగా మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో రమాకాంత్ హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు. కాగా, పెంబి గ్రామానికి చెందిన ఇస్మాయిల్ రూ.51,200 తైబజార్ వేలం దక్కించుకున్నారు. ఇక్కడ ఎంపీవో అనిల్‌కుమార్, జీపీ కార్యదర్శి నరేశ్‌చారి, తదితరులు ఉన్నారు.

క్రీడల్లో రాణించాలి

బేల, మార్చి 25: ప్రతిఒక్కరూ చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని గ్రంథాలయ మాజీ చైర్మన్ రౌతు మనోహర్ పేర్కొన్నారు. చండ్‌పెల్లిలో జైలింగు జై లింగు కబడ్డీ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై గెలుపొందిన బహుమతులు అందజేశారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రమోద్‌రెడ్డి, సీనియర్ నేతలు దేవన్న ఒళ్లప్పర్ మస్కే తేజరావ్, సతీశ్‌పవార్, విపిన్ ఖోడే, జంగ్ షాప్ సోనే రావు, భుజంగరావు, తదితలు ఉన్నారు.

మార్కెట్‌లో పత్తికి మంచి డిమాండ్

మాట్లాడుతున్న ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ హైదరాబాద్ డైరెక్టర్ యకాద్రి

ఎదులాపురం, మార్చి25: పత్తికి అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందని, వ్యవసాయశాఖ, కేవీకే శాస్త్రవేత్తల సూచనలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ హైదరాబాద్ డైరెక్టర్ యకాద్రి పేర్కొన్నారు. మంగళవారం కృషి విజ్ఞాన కేంద్రంలో ఐసీఏఆర్ నాగ్‌పూర్, ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో కిసాన్ మేళా నిర్వహించారు. ప్రధానంగా అధిక సంద్రతతో పత్తి సాగుపై రైతులకు అవగాన కల్పించారు. ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం ద్వారా చేపట్టిన కార్యక్రమాలు, పంటల వివరాలు, దిగుబడుల గురించి ప్రాజెక్టర్ ద్వారా తెలియజేశారు. విత్తనాలు, పరికరాల స్టాళ్ల గురించి రైతులు తెలుసుకున్నారు. కార్యక్రమంలో కేంద్రీయ ప్రతి పరిశోధన సంస్థ నాగపూర్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శాంతి, ఉత్తర తెలంగాణ మండల సహ పరిశోధన సంచాలకురాలు డాక్టర్ శ్రీలత, కేవీకే సమన్వయకర్త డాక్టర్ ప్రవీణ్‌కుమార్, వ్యవసాయ పరిశోధనా స్థానం అధిపతి డాక్టర్ రాంప్రసాద్, అగ్రికల్చర్ కాలేజ్ అసోసియేట్ డీన్ డాక్టర్ శ్రీధర్ హన్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి, కేవీకే, వ్యవసాయ పరిశోధన స్థానం, అగ్రికల్చరల్ కాలేజీ శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమయపాలనేది?

- ఇష్టారీతిన పాఠశాలకు వస్తున్న టీచర్లు
- సార్లు లేకపోవడంతో ఆరుబయట విద్యార్థులు

పార్‌పెల్లితండాలో ఉదయం తొమ్మిది దాటినా టీచర్ రాకపోవడంతో ఖాళీగా కూర్చున్న విద్యార్థులు

మల్లాపూర్ ప్రైమరీ స్కూల్‌లో ఆరుబయట ఆడుకుంటున్న విద్యార్థులు

లక్ష్మణచాంద, మార్చి 25: ఒంటిపూట బడుల నేపథ్యంలో ఉదయం 7.45 గంటల కంటే ముందే పాఠశాలకు రావాల్సిన ఉపాధ్యాయులు ఇష్టారీతిన వస్తున్నారు. దీంతో విద్యార్థులు ఆరుబయటే ఆడుకుంటుండగా, నాణ్యమైన విద్య అందడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. మంగళవారం పార్‌పెల్లితండా, పార్‌పెల్లి, మల్లాపూర్, మాచాపూర్ ప్రాథమిక పాఠశాలల్లో ఏ ఒక్క టీచర్ కూడా సమయపాలన పాటించలేదు. వివరాల్లోకి వెళ్తే.. పార్‌పెల్లి తండా పాఠశాల ఏకోపాధ్యాయ పాఠశాలలో టీచర్ 9.20 దాటినా రాకప